keratam.in
www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
గురువారం, 23 నవంబర్, 2023
పేజీలు : 08



# మీ ఇంట్లో ఒకడిగా..

- మీ కొడుకుగా మీ బాధల్లో భరోసాగా ఉన్నాను..
- నేను రాకపోయినా నా భార్య, నా కుమార్తెలు వచ్చారు: కందాళ...

**పాలేరు, కెరటం న్యూస్ ప్రతినిధి**

మన పాలేరు నియోజకవర్గంలో శుభ కార్యమైనా, ఆశుభ కారమైనా వచ్చిన నాయకుడు ఎవరైన ఉన్నారా, కానీ నేను వచ్చాను.. నేను రాకపోయినా నా భార్య నా కుమార్తెలు నీకు అండగా ఉన్నారు... ఈ సారి జరిగే ఎన్నికలు ఒక లోకల్ నాన్ లోకల్ మధ్య జరిగే ఎన్నికలు తప్పకుండా బీఆర్ఎస్ అభ్యర్థిగా నన్ను మరోసారి గెలిపించి అసెంబ్లీ కి పంపాలని కందుకూరి ఉపేందర్ రెడ్డి అన్నారు. జనమా..గులాబీపూల వనమా అనేలా పోటెత్తిన నేలకొండపల్లి ప్రజలను చూసి కందాళ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారాసలో పెరిగిన ఉత్సాహం పెరిగిందన్నారు.

వేలాదిగా తలలివచ్చిన మీ.. అభిమానం చూస్తుంటే కందాళ కి బారి మెజారిటీ వస్తుందని అన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో



నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఐదు ఏండ్లుగా నేను



# అరాచక శక్తులతో బీహార్‌ను మించిన ఖమ్మం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

అరాచక శక్తులతో ఖమ్మం బీహార్ ను మించిపోయిందని మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం ఖమ్మం నగరంలో పలు డివిజన్లలో రోడ్ షోలు, ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా 25వ డివిజన్ విజయలక్ష్మి హాస్పిటల్ సెంటర్ రోడ్ షోలో తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... నేను నాది అనే అహంకారంతో ఖమ్మం లో అన్ని వర్గాలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజాశక్తి ముందు ఎవరైనా తల వంచాల్సిందేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అవినీతి అహంకార పాలనతో జనం విసుగెత్తారని ఆరోపించారు. ఖమ్మంలో అరాచక పాలనను తరమి కొట్టాలని అమెరికా లో ఉన్న వాళ్లు కూడా ఓటేయడానికి ఖమ్మం వస్తున్నారని తెలిపారు.

పదవులు శాశ్వతం కాదు ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేసిన పనులే నిలుస్తాయని తెలిపారు. హైదరాబాద్ తరువాత ఖమ్మం ఆదర్శ నగరంగా నిలపాలని నా ప్రయత్నం ఉంటుందన్నారు. గోదావరి జలాలతో పాలేరు రిజర్వాయర్ నింపితే శాశ్వత తాగు నీటి సమస్య కు పరిష్కారం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జంజిరాల రాజేష్, పొదిల రవికుమార్, కామ అశోక్, కూల్ హోమ్ ప్రసాద్, బాణాల లక్ష్మణ్, శ్రీనుతో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌ను బంగాళాఖాతంలో పడేద్దాం

## పీపుల్స్ గవర్నమెంట్ తెచ్చుకుందాం



- ఆరు గ్యారెంటీల అమలకు నిధులు లేకుంటే.. బిఆర్ఎస్ మేనిఫెస్టో అమలుకు నిధులు ఉన్నాయా?
- కెసిఆర్ కేటీఆర్ చెప్పినట్టుగా మోసం మాటలు చెప్పం
- కాంగ్రెస్ చేసిందే చెప్తుంది చెప్పేదే చేస్తుంది
- కాంగ్రెస్లో గెలిచి బిఆర్ఎస్ లోకి వెళ్లి మంత్రి సబిత చేసిన అభివృద్ధి ఏంటి?
- మహేశ్వరం, రాజేంద్రనగర్, లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

ప్రజల సంపదను లూటీ చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో పడేసి తెలంగాణలో ప్రజల ప్రభుత్వం తెచ్చుకుందామని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం, రాజేందర్ నగర్, అసెంబ్లీ అభ్యర్థులు కే ఎల్ ఆర్, కస్తూరి నరేందర్ లను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గాల్లో జరిగిన రోడ్ షో కార్యక్రమాల్లో పాల్గొని, కార్నర్ మీటింగ్లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్ రావులు చెప్పినట్టుగా మోసం మాటలు కాంగ్రెస్ పార్టీ చెప్పదని, చెప్పిందే చేస్తది, చేసేదే చెప్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలు అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో అమలు చేస్తామని వెల్లడించారు. బిఆర్ఎస్ పాలకులు ప్రజలకు చెందాల్సిన సంపదను దోపిడీ చేసినందున ఆసంపద ప్రజలకు అందలేదన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుకు నిధులు ఎక్కడివని అనడానికి కేసీఆర్, కేటీఆర్ కు బుద్ధుండాలని దుయ్యబట్టారు. కాంగ్రెస్ హామీల అమలుకు నిధులు లేకుంటే.. బిఆర్ఎస్ ప్రకటించిన మేనిఫెస్టో అమలు చేయడానికి బిఆర్ఎస్ పాలకులు నిధులు ఎక్కడి నుంచి తీసుకువస్తారని ప్రశ్నించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం నిధులను దోపిడీ చేసినట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఉండదన్నారు. దోపిడి ఉండదు కాబట్టే ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో పాటు మేనిఫెస్టో, డిక్లరేషన్లు అమలకు నిధుల కొరత ఉండదన్నారు. మాయమాటలతో మభ్యపెట్టిన బిఆర్ఎస్ పాలకులకు ఈనెల 30 నా ఎన్నికలు జరిగిన తర్వాతిక రాష్ట్రంలో భవిష్యత్తు ఉండదన్నారు. ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడెకరాలు, దళితున్ని ముఖ్యమంత్రి చేస్తామని చెప్పి బిఆర్ఎస్ మోసం చేసినట్లుగా కాంగ్రెస్ మోసం చేయదని, ఇచ్చిన ప్రతి

# కమలన్నా... నీకే మా ఓటు

- కమల్ రాజుకు అభయమిచ్చిన కూలీలు
- కెసిఆర్ పాలన లోనే వ్యవసాయం పండుగగా మారిందన్న కమల్ రాజు



మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

అన్నా.. నీకే మా ఓటు...నిన్ను గెలిపించుకుంటాం..అని పలువురు కూలీలు లింగాల కమల్ రాజు కు అభయమిచ్చారు. ఈ సందర్భంగా కమల్ రాజు మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ పాలనలో వ్యవసాయం పండుగగా మారిందని వ్యవసాయ కూలీలు తెలిపారు. బుధవారం నాడు మధిర మండలం బయ్యారం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు గారు మార్గం మధ్యలో పత్తి పొలంలో ఉన్న వ్యవసాయ కూలీల వద్ద కాసేపు ఆగి కారు గుర్తుపై ఓటేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంలో వ్యవసాయ కూలీలు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత ఏ నాయకుడు రైతుల గురించి ఆలోచించలేదని కానీ కేసీఆర్ గారు మాత్రం రైతుకు పంటకు పెట్టుబడి సాయం కోసం రైతు బంధు ఇస్తూ, రైతన్న చనిపోతే కుటుంబానికి అండగా ఉండేందుకు రైతు బీమా ద్వారా ఐదు లక్షల రూపాయల ఆర్థిక భరోసా కల్పిస్తూ, రైతుల పంట సాగు కోసం వ్యవసాయానికి 24 గంటల పాటు ఉచిత విద్యుత్తు తో పాటుగా పుష్కలంగా సాగునీరు ఉండేలా ఏర్పాట్లు చేసి పండిన పంటను ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేస్తూ వ్యవసాయ రంగానికి పండుగగా మార్చారన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతు ఆత్మహత్యలు చూశామని ప్రస్తుత కెసిఆర్ పాలనలో రైతు కుటుంబంలో సంతోషాలు చూస్తున్నామన్నారు. నేడు గ్రామాల్లో రైతులు చల్లగా ఉన్నారని తద్వారా వ్యవసాయ కూలీల కుటుంబాల్లో కూడా ఆనందాలు కనిపిస్తున్నాయన్నారు. ఈ ఎన్నికల్లో కేసీఆర్ గారికే మా మద్దతు ఉంటుందని కారు గుర్తుపైనే ఓటేస్తామన్నారు

# చిరు వ్యాపారుల జీవితాలను చిద్రం చేసిన బిఆర్ఎస్

- సుమారు 200 చిరు వ్యాపారుల కుటుంబాల ను రోడ్డుపాలు చేశారు
- భట్టి విక్రమార్క గెలిస్తేనే చిరు వ్యాపారుల జీవితాల్లో వెలుగులు..
- నిర్ధాక్షిణ్యంగా చిరు వ్యాపారుల దుకాణాలను తీయించిన కమల్ రాజ్..
- సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందినివిక్రమార్క ముందు మొరపెట్టుకున్న చిరు వ్యాపారులు



మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

మధిర మున్సిపాలిటీలో సుమారు 200 మంది చిరు వ్యాపారుల జీవితాలను ఛిద్రం చేసింది టిఆర్ఎస్ పార్టీ అని ఈరోజు చిరు వ్యాపారులు బ్రతుకులు రోడ్డు పాలయ్యాయని వాపోతూ.. సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క గారి సతీమణి మల్లు నందినివిక్రమార్క ముందు చిరు వ్యాపారులు మొరపెట్టుకున్నారు. మధిర మున్సిపాలిటీలో రోడ్డు పక్కన బడ్డికొట్లు పెట్టుకొని జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారుల దుకాణాలను మున్సిపాలిటీ వాళ్లు కమల్ రాజ్ ఆదేశాలతో నిర్ధాక్షిణ్యంగా తీసివేశారని దానితో మా బ్రతుకులు రోడ్డుపాలయ్యాయని మా పిల్లల భవిష్యత్తు నాశనం చేశారని చిరు వ్యాపారులు కన్నీరు మున్నీరుగా విలపించారు.కాబట్టి టిఆర్ఎస్ కు బుద్ధి చెప్పాలంటే భట్టి విక్రమార్క మధిరలో గెలవాలని వారికే మా మద్దతిస్తామని మీరు గెలిచిన తర్వాత మా బ్రతుకుల్లో వెలుగులు నింపాలని వారు కోరారు. ఈ సందర్భంగా మల్లు నందినివిక్రమార్క మాట్లాడుతూ తప్పనిసరిగా చిరు వ్యాపారులకు కాంగ్రెస్ పార్టీ మల్లు భట్టి విక్రమార్క అండగా ఉంటారని మీరు అధైర్య పడవద్దని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. ఈనెల 30న జరిగే మధిర అసెంబ్లీ ఎన్నికల్లో "హస్తం" గుర్తుపై ఓటేసి భట్టి విక్రమార్కను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మల్లు నందినివిక్రమార్క గారు చిరు వ్యాపారులను కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ ముఖ్య నాయకులు, టిడిపి, సిపిఐ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.







# బిఆర్ఎస్‌ను బంగాళాఖాతంలో పడేద్దాం..

(మొదటి పేజీ తరువాయి...)



హామీని అమలు చేసిన చరిత్ర కాంగ్రెస్కు ఉందన్నారు ప్రజలను మోసం చేయడం బిఆర్ఎస్ కు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని 10 ఏండ్లుగా ఇందిరమ్మ ఇల్లు కూడా సీఎం కేసీఆర్ ఇవ్వలేదన్నారు. దొరల తెలంగాణకు ప్రజల తెలంగాణకు మధ్యన జరుగుతున్న ఎన్నికల్లో ప్రజలు గెలవడం వల్ల ప్రజల సంపద ప్రజలకు పంచబడుతుందన్నారు.

**కాంగ్రెస్లో గెలిచి బీఆర్ఎస్‌కు వెళ్లి మంత్రి సబిత ఏం అభివృద్ధి చేసింది..**

కాంగ్రెస్ కార్యకర్తలు తమ రక్తాన్ని చెమటగా మార్చి ఎన్నికల్లో తీవ్రంగా కష్టపడి సబితా ఇంద్రారెడ్డిని గెలిపిస్తే మంత్రి పదవి కోసం టిఆర్ఎస్ లోకి వెళ్లిన ఆమె ఐదేళ్లు అధికారంలో ఉండి రంగారెడ్డి జిల్లాలో ఏం అభివృద్ధి చేసిందని ప్రశ్నించారు. ఐదు సంవత్సరాలు అధికారంలో ఉన్న మంత్రి సబితా ఇంద్రారెడ్డి పదిమందికి ఇల్లు ఇచ్చిందా? రేషన్ కార్డులు ఆధనంగా ఇప్పించిందా? ఆరోగ్యశ్రీ కార్డులు అదనంగా ఇప్పించిందా? పదిమందికి పింఛన్లు అదనంగా ఇప్పించిందా ఎవరికైనా దళిత బంధు ఇప్పించిందా? మరి అధికారంలో నుండి ఏం చేసిందని నిలదీశారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న పార్టీలో ఉండి ఏమీ అభివృద్ధి చేయని సబితా ఇంద్రారెడ్డి మల్లి గెలిచి మహేశ్వరాన్ని ఏం అభివృద్ధి చేస్తుందో ప్రజలు ఆలోచించుకోవాలని సూచించారు. గత ప్రభుత్వాలు పేదలకు పంపిణీ చేసిన అసైన్డ్ భూములను టిఆర్ఎస్ ప్రభుత్వం బలవంతంగా గుంజుకొని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టిన ఆ భూములను తిరిగి తీసుకొని పేదలకు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. మీరు వేసే ఓటు విలువైనదిగా ఉండాలని ఓటు విలువ పడిపోయేదిగా ఉండవద్దన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి ప్రభంజనంలా వీస్తున్నందున కాంగ్రెస్ అభ్యర్థులకు మీ ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# మీ ఇంట్లో ఒకడిగా..

(మొదటి పేజీ తరువాయి...)

చేసిన అభివృద్ధి మీ కండ్ల ముందు ఉంది. నేడు తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ ప్రభుత్వం. కోతల్లేని కరెంటు ఇస్తున్న ఎకైక ప్రభుత్వం బీఆర్ ఎస్ ప్రభుత్వం. కళ్యాణలక్ష్మి కింద లక్ష పదహారు వేల రూపాయలు ఇస్తున్న ఎకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం. మిషన్ భగీరథ ద్వారా నల్లా నీళ్లు ఇస్తున్న  ఎకైక ప్రభుత్వం బీఆర్ ఎస్ ప్రభుత్వం. రైతుబీమా కింద రైతన్న చనిపోతే ఐదు లక్షలు ఇస్తున్న ఎకైక ప్రభుత్వం బీఆర్ ఎస్ ప్రభుత్వం. కానీ కాంగ్రెస్ అమలుకానీ హామీలు ఇస్తుంది కాంగ్రెస్సోళ్ల మాటలు నమ్మితే ఆగమవుతాం. మళ్లీ మేము అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికి కేసీఆర్ బీమా కింద ఐదు లక్షల బీమా. నాలుగు వందలకే గ్యాస్ సిలిండర్ ఇస్తాం.ప్రతి మహిళకు మూడు వేల భృతినిస్తామని కందాళ తెలిపారు.  రైతుబంధు కింద పదహారు వేలు ఇస్తాం. గురుకులాల్లో సన్నబియ్యంతో రుచికర భోజనం పెడుతున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్.ప్రతి ఊరిలో పల్లె ప్రకృతివనాలు.. వైకుంఠధామాలు కట్టారు. ఈ సారి జరిగే ఎన్నికలు ఒక లోకల్ నాన్ లోకల్ మధ్య జరిగే ఎన్నికలు, నియోజకవర్గ భవిష్యత్తుని నిర్ణయించే ఎన్నికలు. దళిత బంధు నియోజక వర్గంలో అందరికీ అమలు చేస్తాం. పని చేసే ప్రభుత్వాన్ని దీవించండి.. కారు గుర్తుకు ఓటేయండి..భారీ మెజార్టీతో గెలిపించండని అన్నారు.

# సింగరేణి కార్మికులకు ఇన్‌కం టాక్స్ రద్దు చేస్తాం

- దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన వ్యక్తి నరేంద్ర మోడీ..
- రైతులు ధర్నా చేస్తే జైలుకు పంపిండ్రు..
- సీతారామ ప్రాజెక్టును రీ డిజైన్ పేరుతో కేసిఆర్ కాలయాపన..
- కాళేశ్వరం ప్రాజెక్టు కుంగతో లక్షల కోట్లు నష్టం..
- బీసీలకు రాజ్యాధికారం..
- పెట్రోల్,డీజిల్ పై వ్యాట్ తగ్గిస్తం..
- తెలంగాణ రాష్ట్ర బిజెపి చేరికల కమిటీ చైర్మన్,హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్
- బిజెపి అభ్యర్థి రవీంద్ర నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ విజయ సంకల్ప సభ



**ఇల్లందు,నవంబర్22(కెరటం ప్రతినిధి)**

రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రాగానే సింగరేణి కార్మికులకు ఇన్కమ్ టాక్స్ రద్దు చేస్తామని తెలంగాణ రాష్ట్ర బిజెపి చేరికల కమిటీ చైర్మన్,హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు.బుధవారం నియోజకవర్గ బిజెపి అభ్యర్థి రవీంద్ర నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ జెకె కాలనీలోని సింగరేణి గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన విజయ సంకల్ప సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు.సింగరేణి పుట్టినిల్లు అయినా ఇల్లందులో సింగరేణి కార్మికుల సమస్యలను తీర్చలేని వ్యక్తి కెసిఆర్ అన్నారు.సింగరేణి కార్మికులు తెలంగాణ ఉద్యమంలో ముఖ్యపాత్ర పోషించారన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మిర్చి రైతులు మద్దతు ధర కోసం ధర్నా చేస్తే రైతులను జైలుకు పంపిన ఘనత కేసిఆర్ దే అని అన్నారు.రెండు సార్లు ఎమ్మెల్యేగా,ఓసారి మంత్రిగా అనుభవం ఉన్న రవీందర్ నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలో చిరకాల కోరిక కోమరారం, బోడు మండలాల ఏర్పాటు చేస్తామని నాయకులు చెప్పి మాయమాటలతో మభ్యపెడుతూ వస్తున్నారని విమర్శించారు.బిజెపి అభ్యర్థిని గెలిపిస్తే 6 నెలల్లో మండలాల ఏర్పాటు చేస్తామన్నారు. సీతారామ ప్రాజెక్టును రీ డిజైన్ పేరుతో కేసిఆర్ కాలయాపన చేశారనన్నారు.సీతారామ ప్రాజెక్టు ఏర్పాటు చేసి ఇల్లందు,డోర్నకల్ నియోజకవర్గాల భూములు సస్యశ్యామలం చేస్తామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును లక్ష కోట్లతో కడితే గంగ పాలు చేసిందే గాక మూడు సంవత్సరాలకే కుంగిపోయిందన్నారు. రైతులు పండించిన ధాన్యానికి క్వింటాకు 10 కేజీల తరుగు తీసిన ఘనుడు కేసీఆర్ అన్నారు.రాష్ట్రంలో కేసిఆర్ మాటిస్తే తప్పుతాడని అదే ప్రధాని మోడీ అమలు చేస్తున్నారు. బిజెపి అధికారంలోకి వస్తేరైతు కూలీలకు 5 లక్షల బీమా పథకం వర్తింప చేస్తామన్నారు. రూపాయి ఖర్చు లేకుండా పది లక్షల వరకు పేద ప్రజలకు వైద్యం,సంవత్సరంలో నాలుగు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామన్నారు. బీసీలకు రాజ్యాధికారం రావాలంటే రాష్ట్రంలో బిజెపిని గెలిపించాల న్నారు. బిజెపి అధికారంలోకి వస్తే పెన్షన్లు పోవని, కుటుంబంలో ఇద్దరు వృద్ధులు ఉంటే ఇద్దరికి పెన్షన్ ఇస్తామన్నారు. తెలంగాణలో మహిళా గ్రూపులో 60 లక్షల మంది మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు.రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తే పెట్రోల్,డీజిల్ పై వ్యాట్ తగ్గిస్తామన్నారు. ఐకెపి సెంటర్లను ఏర్పాటు చేసి తరుగు లేకుండా రైతులు పండించిన ధాన్యాన్ని క్వింటాకు రూ.3100 కొంటామన్నారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ఆరు నెలలకు ఒకసారి ఉద్యోగాల భర్తీ చేస్తామన్నారు. దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన వ్యక్తి నరేంద్ర మోడీ అన్నారు.ఈ కార్యక్రమంలో భద్రాది కొత్తగూడెం బిజెపి జిల్లా అధ్యక్షులు రంగారావు, పట్టణ అధ్యక్షులు సంజీవరెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ బాలగాని బాలగాని గోపి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మచ్చలేని మనిషి మోకాళ్ళ కృష్ణ..

**ఇల్లందు,నవంబర్ 22(కెరటం ప్రతినిధి)**




డబ్బు,మద్యానికి అమ్ముడుపోయి ఓటు వేసి మరల మోసపోవద్దని న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు సాదినేని వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం న్యూడెమోక్రసీ అభ్యర్థి మోకాళ్ళ కృష్ణ విజయాన్ని కాంక్షిస్తూ గవర్నమెంట్ హాస్పిటల్ నుండి గోవింద్ సెంటర్ వరకు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా జగదాంబ సెంటర్లో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో న్యూ డెమోక్రసీ నాయకులు సాదినేని వెంకటేశ్వరరావు, ఆవునూరి మధు మాట్లాడుతూ..సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో లక్షలాది ఎకరాలు పోడు భములు నరకించి ఆదివాసి గిరిజన గిరిజనేతరుల రక్షణ కొరకు కొట్లాడిందని వారన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీల హక్కుల కోసం,మౌలిక సదుపాయాల కొరకు ప్రభుత్వాలపై ఎన్నో ఉద్యమాలు చేసి విజయం సాధించి పేద ప్రజలకు అండదండగా ఉంటూ పోరాటాలు నిర్వహించిన పార్టీ సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ మాత్రమే అన్నారు.అటువంటి పార్టీ నుంచి మూడుసార్లు మాణిక్యారం సర్పంచిగా ఎన్నికైన మచ్చలేని మంచి మనిషి,నిజాయితీపరుడు కామ్రేడ్ మోకాళ్ల కృష్ణను పోటీలో నిలిపిందని కామ్రేడ్ మోకాళ్ళ కృష్ణ కుండ గుర్తుపై ఓటు వేసి గెలిపించాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం అంకితభావంతో పని చేస్తున్నటువంటి సిపిఐ(ఎంల్) డెమోక్రసీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.నీతికి నిజాయితీకి మారుపేరైన కామ్రేడ్ మోకాళ్ళ కృష్ణ కుండ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా వారు కోరారు.ఇల్లందు పట్టణం మెయిన్ బజార్ లో నిర్వహించిన రోడ్ షోలో అరుణోదయ సంస్కృతిక కళారూపాలు విశేషంగా ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు వి.సంధ్య,జి.ఝాన్సీ,జే వి చలపతిరావు, సారంగపాణి, తదితరులు పాల్గొన్నారు.






# మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆరే

## ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్

ఇల్లందు,నవంబర్22(కెరటం ప్రతినిధి)

రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తూ ఇతర రాష్ట్రాలూ గర్వపడేలా పాలన సాగిస్తున్న కేసీఆర్ మూడోసారీ ముఖ్యమంత్రి,ఇల్లందు నియోజకవర్గంలో హరిప్రియ గెలుపు ఖాయం అని ఇల్లందు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్ అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 16,17 వార్డులలో ఆయన విస్తృతంగా పర్యటించి బానోత్ హరిప్రియ నే భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కేసిఆర్ ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, 24 గంటల విద్యుత్, కళ్యాణ్ లక్ష్మి, షాది ముబారక్, ఆసరా పెన్షన్లు, సీఎం రిలీఫ్ ఫండ్ వంటి సంక్షేమ పథకాలు ఇల్లందు నియోజకవర్గంలో 1,34,000 కుటుంబాలు పొందాయన్నారు.గ్యారంటీ వారంటీ లేని కాంగ్రెస్ పార్టీని నమ్మితే రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిపోవడం గ్యారెంటీ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ సమయంలో పవర్ హాలిడేలను ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదన్నారు. ఈ కార్యక్రమంలో గిన్నారపు రజిత, ఊట్ల రాజేష్, రమేష్, గిన్నారపు రాజేష్, రవి, సంతోష్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.





# కోయచెలక లో తుమ్మలకు అపూర్వ స్వాగతం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

మంగళవారం సాయంత్రం ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గా రఘునాథపాలెం మండలం కోయచేలక గ్రామంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ టిడిపి సిపిఐ పార్టీ నాయకులు కలిసి. తుమ్మల విజయాన్ని ఆకాంక్షిస్తూ ఏర్పాటుచేసిన ర్యాలీ లో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు. ర్యాలీ అనంతరం సభను ఉద్దేశించి తుమ్మల గారు మాట్లాడుతూ అరాచక అవినీతి రాజ్యం తరమి కొట్టాలి ఇందిరమ్మ రాజ్యం రాబోతుంది, సోనియా గాంధీ ఆలోచన లతో ఆరు గ్యారంటీ పథకాలు ఆడ బిడ్డల పెళ్ళికి లక్ష రూపాయల తో పాటు తులం బంగారం రైతు భరోసా తో రైతాంగం కు అండగా కాంగ్రెస్ తెలంగాణ సంపద దొరల పాలు కాకుండా ప్రజలకు చెందేలా కాంగ్రెస్ పాలన బెదిరించి ఓట్లు వేస్తారంట వారి సంగతి మహిళలే చూస్తారు సీతారామ ప్రాజెక్ట్ తో బుగ్గవాగు నింపి సాగు నీటి కష్టాలు దూరం చేస్తా నా రాజకీయ లక్ష్యం గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్య శ్యామలం చేయడమే ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధాకృష్ణ గారు, పట్టణ అధ్యక్షులు జావిద్ గారు, ఎంపీపీ గౌరీ గారు, బాలాజీ నాయక్ గారు, సీనియర్ నాయకులు కొత్త సీతారాములు, పొదిల రవికుమార్, శెట్టి రంగారావు, తోపాటు ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# తల్లికొడుకుల హోరాహోరీ ప్రచారం..

**వనమా గెలుపే లక్ష్యంగా కొల్లు పద్మతో పాటు కుమారుడు సంపత్ ముమ్మర ప్రచారం**



**లక్ష్మీదేవిపల్లి, నవంబర్22(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపును కాంక్షిస్తూ.. ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అద్యక్షులు శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసి కొల్లు పద్మతో పాటు ఆమె పెద్ద కుమారుడు కొల్లు సంపత్ కుమార్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. అశోక్ నగర్ పంచాయతీలో కొల్లు పద్మ పెద్ద కుమారుడు కొల్లు సంపత్ కుమార్ తల్లికి తగ్గ తనయుడిగా వనమా గెలుపు కోసం తనదైనశైలిలో వనమా చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చెబుతూ ముందుకు సాగుతున్నారు. ఏడు పదుల పైన వయసు ఉన్న కూడా ఎమ్మెల్యే వనమా ప్రజల కష్టసుఖాలు పంచుకుంటూ ఆ కష్టాలను తీరుస్తూ ప్రతి క్షణం ప్రజలకోసమే పాటుపడుతూ ఉండే వనమా కారు గుర్తుకే ఓటు వేసి బారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు.



**శ్రీనగర్ పంచాయతీలో కొల్లు పద్మ ప్రచారం...**

తల్లికి తగ్గ తనయుడిగా అశోక్ నగర్ పంచాయతీలో ప్రచారంలో దూసుకుపోతున్న ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అద్యక్షులు శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసి కొల్లు పద్మ పెద్ద కుమారుడు కొల్లు సంపత్ కుమార్‌తో పాటు శ్రీనగర్ పంచాయతీలో వనమా గెలుపు కోసం తనదైనశైలిలో వనమా చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చెబుతూ కొల్లు పద్మ ముమ్మర ప్రచారం నిర్వహించారు. వార్డు మెంబర్ స్థాయి నుంచి ఎమ్మెల్యేగా, మంత్రిగా కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు ఎంతో సేవలు చేశారన్నారు. ఏకష్టం వచ్చినా నేనున్నాననే భరోసా కల్పిస్తూ.. నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడారని తెలిపారు. ఏడు పదుల పైన వయసు ఉన్న కూడా వనమా ప్రజల కష్టసుఖాలు పంచుకుంటూ ఆ కష్టాలను తీరుస్తూ ప్రతి క్షణం ప్రజల కోసమే పాటుపడుతూ ఉండే వనమా కారు గుర్తుకే ఓటు వేసి బారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సాంబశివరావు, కొండలరావు, ప్రసాద్ ,పావని, రజని, రాధిక, రమ, చిట్టెమ్మ, గోరుబీ, రేణుక, విజయ, ఫ్రేమ్, సుభద్ర, శిరీష, సరోజినీ, సీతమ్మ, సత్యవతి, సుజాత, రాద, మమత, నాగమణి, తదితరులు పాల్గొని కారు గుర్తుకే ఓటు వేస్తామని ముక్తకంఠంతో తెలిపారు.

# పెన్షనర్లకు అండగా ఉంటా..

**భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య**



**భద్రాచలం, నవంబర్ 22(కెరటం ప్రతినిధి)**

ఇంటింటికి ప్రచారంలో భాగంగా బుధవారం ఉదయం భద్రాచలం గవర్నమెంట్ హాస్పిటల్ సెంటర్లో ఉన్న తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో రిటైర్ అయిన ఉద్యోగులను భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా పెన్షనర్ల సమస్యలను రిటైర్డ్ ఉద్యోగులు ఎమ్మెల్యే ముందు ఉంచారు. ఈసారి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తప్పకుండా పెన్షనర్ల సమస్యను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రతి నెల ఒకటో తేదీనే పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ భద్రాచలం అధ్యక్షులు జి భూషణ్ రావు, కార్యదర్శి జి వెంకన్న, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎంఏ ఖాదర్, అరకు మాజీ ఎమ్మెల్యే స్వామి, కాంగ్రెస్ టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షులు చింతిరాల రవికుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

**జగదీష్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం**

భద్రాచలం జగదీష్ కాలనీలో బుధవారం సాయంత్రం భద్రాచలం ఎమ్మెల్యే పోడెం వీరయ్య విస్తృతంగా ప్రచారం చేశారు. జగదీష్ కాలనీ వాసులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే వీరయ్య పాల్గొని హస్తం గుర్తుకే ఓటు వేయమని అభ్యర్థించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందని భద్రాచలంలో ఉన్న సమస్యలన్నిటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్,





కల్లూరి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ కు మద్దతుగా నిలవాలని,పోడెం వీరయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అరకు మాజీ ఎమ్మెల్యే గంగాధర స్వామి మాట్లాడుతూ వీరయ్య లాంటి మంచి మనిషిని గెలిపించుకుంటే భద్రాచలం భవిష్యత్తు బాగుంటుందని, నిజాయితీగా అందరికీ వీరయ్య కృషి చేస్తాడని, అందువల్ల పోడెం వీరయ్యను గెలిపించాలని కోరారు. అనంతరం ఏఐసీసీ నాయకులు శివ శంకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ అధ్యక్షుడు సరెళ్ల నరేష్, ఏఐసీసీ నాయకులు బుడగం శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరేల రవికుమార్, భోగాల శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ యూత్ అధ్యక్షులు సరెళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# పినపాక టిడిపి శ్రేణులు విజ్ఞతతో ఓటు వేయాలి

- కాంగ్రెస్ కు ఓటు వేస్తే పరోక్షంగా ఏపీ సీఎం జగన్ కు వేసినట్టే..
- సీఎం జగన్ ప్రియ శిష్యుడి బంట్రోతును గెలిపిస్తారా..?
- చంద్రబాబు అక్రమ అరెస్టుపై మొదటిసారి స్పందించిన వ్యక్తిని నేనే..
- అభివృద్ధికి మద్దతు ఇస్తారా..?
- ఆలోచన చేయండి... పని చేసే వారికి అవకాశం ఇవ్వండి
- బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్



**పినపాక, నవంబర్21(కెరటం ప్రతినిధి)**

పినపాక నియోజకవర్గంలోని టిడిపి శ్రేణులు ఈ సారి జరిగే అసెంబ్లీ ఎన్నికలలో విజ్ఞతతో ఓటు వేయాలని, కాంగ్రెస్ కు ఓటు వేస్తే పరోక్షంగా ఏపీ సీఎం జగన్ కు వేసినట్టేనని, సీఎం జగన్ ప్రియ శిష్యుడి బంట్రోతును గెలిపిస్తారా..? అభివృద్ధికి మద్దతు ఇస్తారో ఒక్కసారి పరిశీలన చేసుకోవాలని, చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపితే బి.ఆర్.ఎస్. పార్టీ నుండి మొదటిసారి స్పందించిన ఏకైక వ్యక్తిని తానేనని, ఆలోచన చేసి.. పని చేసే వారికి అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్ అన్నారు. టిడిపి శ్రేణులు ఆత్మపరిశీలనతో తమ మద్దతు తెలపాలని కోరారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని అక్రమ కేసులతో ఇబ్బంది పెడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రియ శిష్యుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆయన శిష్యుడు పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లుకి ఓటు వేసినచో జగన్మోహన్ రెడ్డికి ఓటు వేసినట్లేనని తెలిపారు. కాబట్టి తెలుగు దేశం పార్టీ అభిమానులు, శ్రేణులు అందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి జగన్మోహన్ రెడ్డికి ఓటు వేసినట్లుగా భావించాలని. కాబట్టి మీరు జగన్మోహన్ రెడ్డికి మద్దతు తెలుపుతున్నట్లు ఉంటుందని, ఒకసారి ఆలోచన చేసి ఆత్మ పరిశీలన చేసుకొని ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్‌పార్టీకి ఓటు వేస్తే మీటర్ ఇక్కడ... స్విచ్ ఖమ్మంలో ఉంటుందని, పినపాక నియోజకవర్గంలో అభివృద్ధికి అడుగులు వేస్తున్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి మద్దతు తెలిపి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ గ్రామ సెక్రటరీ

**చింతకాని, కెరటం న్యూస్ ప్రతినిధి**

చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ సెక్రటరీ మాజీ ఉప సర్పంచ్ పగలిపల్లి నారాయణ మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.సీఎల్పీ లీడర్ మధిర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క పగిళ్లపల్లి నారాయణ కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. కార్యక్రమంలో వివిధ హొదాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జనమా..

# గులాబీ వనమా..

- పోటెత్తిన నేలకొండపల్లి...
- బీఆర్ఎస్‌లో పెరిగిన ఉత్సాహం..
- వేలాదిగా తలలివచ్చిన మీ..అభిమానం చూస్తుంటే కందాళకి బారి మెజారిటీ వస్తుంది...
- అంచనాలకు మించి జనం తరలిరావడంతో బీఆర్ ఎస్ లో సర్వత్రా ఆనందం..





**నేలకొండపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి**

నేలకొండపల్లి మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో కందాళ మాట్లాడుతూ నేలకొండపల్లి ప్రజలు మీ ప్రేమకు నేను భానిసను గత ఐదు ఏండ్లుగా నేను చేసిన అభివృద్ధి మీ కండ్ల ముందు ఉందని అన్నారు. నేడు తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమ ప్రభుత్వం, కోతల్లేని కరెంటు ఇస్తున్న ఎకైక ప్రభుత్వం బీఆర్ ఎస్ ప్రభుత్వమని అన్నారు. కళ్యాణ లక్ష్మీ కింద లక్ష పదహారు వేల రూపాయలు ఇస్తున్న ఎకైక ప్రభుత్వం బీఆర్ ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా నల్లా నీళ్లు ఇస్తున్న ఎకైక ప్రభుత్వం బీఆర్ ఎస్ ప్రభుత్వమేనని అన్నారు.

రైతుబీమా కింద రైతన్న చనిపోతే ఐదు లక్షలు ఇస్తున్న ఎకైక ప్రభుత్వం బీఆర్ ఎస్ ప్రభుత్వం, కానీ కాంగ్రెస్ అమలుకానీ హామీలు ఇస్తుంది కాంగ్రెస్సోళ్ల మాటలు నమ్మితే ఆగమవుతామని అన్నారు. మళ్లీ మేము అధికారంలోకి వస్తే ప్రతి ఇంటికి కేసీఆర్ బీమా కింద ఐదు లక్షల బీమా, నాలుగు వందలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామనీ, ప్రతి మహిళకు మూడు వేల భృతినిస్తామని అన్నారు. రైతుబంధు కింద పదహారు వేలు ఇస్తాం, కాంగ్రెస్ పాలనలో గురుకులాల అన్నం ఎలా ఉంటదో అందరికి తెల్సు.. పురుగులతో కూడిన అన్నం తినేవాళ్లు మన పిల్లలు ఇప్పుడు అలాంటి సమస్య లేకుండా ప్రతి గురుకులాల్లో సన్నబియ్యంతో రుచికర భోజనం పెడుతున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ మాత్రమే అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఫించన్ రెండోందలు, పదకొండు సార్లు అధికారంలో ఉంటే కాంగ్రెస్ ఇచ్చింది రెండోందలు, కానీ రెండు సార్లు అధికారంలోకి వచ్చి కేసీఆర్ గారు రెండు వేలు ఇస్తున్నారని కందాళ గుర్తు చేశారు.

మళ్లీ అధికారంలోకి రాగానే ఐదు వేలు ఇస్తారనీ, కాంగ్రెస్ హామీలు గాలి మాటలు.మాయ మాటలను నమ్మి మోసపోవద్దని కందాళ అన్నారు. మనకు ఎవరైన సాయం చేస్తే జీవితంలో మరిచిపోము, ప్రతి ఊరిలో పల్లె ప్రకృతి వనాలు..వైకుంఠధామాలు కట్టారు, ఈ సారి జరిగే ఎన్నికలు ఒక లోకల్ నాన్ లోకల్ మధ్య జరిగే ఎన్నికలు నియోజకవర్గ భవిష్యత్తుని నిర్ణయించే ఎన్నికలని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో శుభకారమైన ఆశుభకారమైన వచ్చిన నాయకుడు ఎవరైన ఉన్నారా... కానీ నేను వచ్చాను.. మీ ఇంట్లో ఒకడిగా మీ కొడుకుగా మీ బాధల్లో భరోసాగా ఉన్నాను. నేను రాకపోయినా నా భార్య వచ్చింది... అభిమానులు, కార్యకర్తలకు నేను ఏంటో తెల్సు.. దళిత బంధు నియోజకవర్గంలో అందరికీ అమలు చేస్తామని అన్నారు.పని చేసే ప్రభుత్వాన్ని దీవించండి..కారు గుర్తుకు ఓటేయండి.. భారీ మెజార్టీతో గెలిపించండని బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ పిలుపునిచ్చారు.





# ఇండస్ట్రియల్ ఏరియాలో పరిశ్రమలు కరువు

- బీఎస్పీ కి అవకాశం ఇస్తే పరిశ్రమలు తీసుకొస్తాం
- మహిళలకు కుటీర పరిశ్రమలు
- బీఎస్పీ కొత్తగూడెం నియోజకవర్గం అభ్యర్థి కామేష్

**చుంచుపల్లి, నవంబర్ 22(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం పారిశ్రామిక ప్రాంతంగా గుర్తించిన ఇండస్ట్రియల్ ఏరియాలో గత 20 సంవత్సరాలుగా ఒక్క పరిశ్రమ వచ్చిన దాఖలాలు లేవని బీఎస్పి కొత్తగూడెం నియోజకవర్గం అభ్యర్థి కామేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.మన కొత్తగూడెం మన కామేష్ కార్యక్రమంలో భాగంగా బుధవారం చుంచుపల్లి మండలంలో ప్రచారాన్ని ముగించుకొని ఇండస్ట్రియల్ ఏరియాలో ప్రచారాన్ని కొనసాగించారు. బీఎస్పి అభ్యర్థి కామేష్ ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా రామాంజనేయ కాలనీ, వెంకటేశ్వర కాలనీ,ఇండస్ట్రియల్ ఏరియా, శేషగిరి నగర్ కు విచ్చేస్తున్న సందర్భాన్ని పురస్కరించుకొని పెద్ద ఎత్తున మహిళలు, యువకులు విచ్చేసి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో పరిశ్రమలు లేక యువశక్తి నిర్వీర్యం అవుతుందని ఆవేదన



వ్యక్తం చేశారు.పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.మహిళలకు సైతం కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేసి వారిని స్వయం ఉపాధి దిశగా అడుగులు వేసేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.గత అనేక సంవత్సరాలుగా పాలన సాగించిన ఏ ఒక్క ప్రజా ప్రతినిధి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం విషయంలో మహిళలు ఎదిగే విషయంలో ఏ విధమైన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఒక్కసారి బీఎస్పీకి అవకాశం కల్పిస్తే తప్పకుండా నియోజకవర్గ రూపురేఖలను మార్చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల జీవన ప్రమాణాలను పెంచడంతోపాటు వారి ఆర్థిక పురాభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.పార్టీలు పాలకులు ప్రజాప్రతినిధులు మారుతున్న కొత్తగూడెం నియోజకవర్గంలో అభివృద్ధి జరగడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.విజ్ఞులైన ప్రజలు ఒక్కసారి ఆలోచించి తనకు అవకాశం కల్పించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో బీఎస్పీ పార్టీకి ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, చుంచుపల్లి మండల అధ్యక్షుడు నాని, వినయ్, యాకూబ్, అల్లావుద్దీన్, మణి తదితరులు పాల్గొన్నారు.